# సిరిసిల్ల పట్టణంలో వాసవి షాపింగ్ మాల్...

# చర్యలు శూన్యం...?

**షాపింగ్ మాల్ వ్యవహారం మళ్లీ చర్చనీయాంశంగా మారింది...!**
**రెసిడెన్షియల్ అనుమతులతో బహిరంగ కమర్షియల్ వ్యాపారనికి చెక్ ఎప్పుడు ..?**
**షాపింగ్ మాల్ కు రెసిడెన్షియల్ పర్మిషన్ తప్ప కమర్షియల్ లేదన్న కమిషనర్...?**
**మున్సిపల్ అధికారుల తీరు తో ప్రభుత్వనికే గండి.**
**షాపింగ్ మాల్ పై మున్సిపల్ అధికారులు, చైర్మెన్ మౌనం ఎందుకు...?**
**ఎదవిధిగా వ్యాపారం కొనసాగడంపై అధికారులపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి...!!**

**రాజన్న సిరిసిల్ల /ప్రజాదివాస్**
సిరిసిల్ల పట్టణం లోని వాసవి వస్త్రాలయ షాపింగ్ మాల్ కు నోటీసులు జారీ చేసిన యధావిధిగా కొనసాగడం పై వ్యవహారం మళ్లీ చర్చనీయంగా మారింది మారింది. రెసిడెన్షియల్ (నివాస) అనుమతులతో నిర్మించిన భవనంలో బహిరంగంగా నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని పలు పత్రికల్లో వార్తలు వెలువడుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.సాక్షాత్తూ మున్సిపల్ కమిషనర్ స్వయంగా ఆ భవనానికి రెసిడెన్సీ పర్మిషన్ మాత్రమే ఉన్నదని, కమర్షియల్ కార్యకలాపాలు నిబంధనలకు విరుద్ధమని, ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అయితే, ఆ తర్వాత కూడా షాపింగ్ మాల్ యథావిధిగా కొనసాగుతుండటంతో అధికారుల వైఖరిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రధానంగా, ఎలాంటి పార్కింగ్ సౌకర్యం లేకుండా వ్యాపారాలు సాగించడం వల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. రద్దీ ఎక్కువగా ఉండే వీధిలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం ఆగ్రహానికి దారితీస్తోంది."నిబంధనలు




ఉల్లంఘించినట్లు అధికారులు అంగీకరించినప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ఎవరిని కాపాడుతున్నారు?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య కుమ్మక్కు ఉందనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, నిబంధనలు అతిక్రమిస్తున్న వాసవి షాపింగ్ మాల్పై తక్షణ చర్యలు తీసుకోవాలని, పారదర్శకంగా విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టే అవకాశముందని

## వాసవి షాపింగ్ మాల్ పై అధికారుల నిర్లక్ష్యం



వాసవి షాపింగ్ మాల్ అనే భవనానికి మున్సిపాలిటీ నుండి రెసిడెన్సి పర్మిషన్ మాత్రమే ఉన్నప్పటికీ, ప్రస్తుతం అందులో కమర్షియల్ వ్యాపారాలు నిర్వహిస న్నారు.ఈ విషయంపై పలు పత్రికల్లో వార్తలు కూడా ప్రచురించ బడ్డా యి. అయినప్పటికీ ఇప్పటివరకు మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో కపోవ డం మాకు ఆందోళన కలిగిస్తోంది.చర్యలు తీసుకోకపోవడం పై అధికా రులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిదంగా నాయకుల అండదండల తోడు అయ్యారనే ఆరోపణలు వినబడు తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలకు దిగాలని కోరుతున్నాం.
**బహుజన కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్యాల మధు, సిరిసిల్ల**

# లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం..



**వేంపల్లి ఏప్రిల్ 05 కడప /ప్రజాదివాస్**
కడపజిల్లా వేంపల్లి మండలం లోని వీరన్నగట్టుపల్లి వద్ద లెవెన్ కె.వి విద్యుత్ వైర్లు తగిలి ఆర్టీసీ బస్సు దగ్ధం అయింది.కదిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేంపల్లి నుంచి కదిరికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ వైర్లు బస్సు టాప్ పై తగలడంతో ఆర్టీసీ బస్సు లో మంటలు చెలరేగాయి. బస్సులో ప్రయాణిస్తున్న 18 మంది ప్రయాణికులు కేకలు వేయడంతో ఆర్టీసీ బస్సును డ్రైవర్ ఆపారు.దీంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. క్రమేపి మంటలు వ్యాపించడంతో ఆర్టీసి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఫైర్ అధికారులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఫైర్ అధికారులు అదుపులోకి తెచ్చినారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**యాచారం /ప్రజాదివాస్** . మండల పరిధిలో నంది వనపర్తి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అనగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొంగరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎంజాల అంజయ్య, ఉప సర్పంచ్ జెనిగ శ్రీశైలం, వార్డు సభ్యులు విజేత, మూలిమయేష్, కొండపురం సుష్మ శ్రీశైలం, నెర్రె శ్రీశైలం, ఎంజాలం యాదయ్య, యంజాల పెద్ద యాదయ్య, మూలి ఎలిషా, మూలి జంగయ్య ,పంది విజయ్, పంది సుధాకర్, పంది వంశీ, ముచ్చర్ల రాకేష్, గుండ్రపల్లి బుగ్గ రాములు, ముచ్చర్ల సతీష్, కొంగరి బిక్షపతి, తెలుగు మల్ల ప్రశాంత్, ఇంజమల్ల లక్ష్మణ్, కొంగరి శివ, మూలి ఆనంద్, కందుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో రేషన్ బియ్యం అక్రమ రవాణా బట్టబయలు -- 1.5 క్వింటాళ్లు స్వాధీనం!



**/ప్రజాదివాస్ ప్రతినిధి.మంచిర్యాల, ఏప్రిల్ 05, 2026:**మంచిర్యాల పట్టణ పరిధిలో రేషన్ బియ్యం అక్రమ రవాణా ఘటన వెలుగులోకి వచ్చింది. ముల్కల్ల శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వెళ్తున్న ట్రాలీని ఆపి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా, ఎన్టీఆర్ నగర్కు చెందిన చింతల రాజు అనే వ్యక్తి ట్రాలీలో సుమారు 1.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని హాజీపూర్ ఎస్సై కిరణ్ కుమార్ వెల్లడించారు.అధికారులు వెంటనే బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, ట్రాలీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## బాబు జగ్జీవన్ రావు ఆశయాలు నేటి తరానికి ఆదర్శం
**- సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి**

**యాచారం /ప్రజాదివాస్** . బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలు నేటి తరానికి



ఆదర్శమని సర్పంచ్ బాసాని బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలో గునుగల్ గేటు దగ్గర బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆయన ఆశయాలను ముందుకి తీసుకుపోవాలని శపథం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ అనిల్ వార్డు సభ్యులు కే సాయి చరణ్, అంబేద్కర్ సీనియర్ నాయకుడు కృష్ణయ్య ,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు టి ప్రశాంత్ రెడ్డి ,అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షులు కుంటి నరేష్ , ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంటి మల్లేష్, సిహెచ్ సత్తయ్య, ఎం సత్తయ్య, నాగేందర్, రాజు, వీరేష్ ,సిహెచ్ భాష, కుంటి రమేష్, వంశి తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు!



**/ప్రజాదివాస్ మంచిర్యాల ప్రతినిధి,క్యాతనపల్లి, ఏప్రిల్ 05, 2026:**క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్వయంగా బందోబస్తును పర్యవేక్షించారు.మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు మూడంచెల భద్రతను అమలు చేశారు. ప్రధాన మార్గాలు, ప్రవేశ ద్వారాలు, ఓటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై కఠినంగా నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, ఎటువంటి అంతరాయాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని సీపీ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు.స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా శాంతి భద్రతలను కాపాడడంలో సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. మొత్తం మీద క్యాతనపల్లిలో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా కొనసాగుతోంది.

# క్యాతనపల్లి చైర్మన్ ఎన్నికల వేళ బాల్క సుమన్ హౌస్ అరెస్ట్

**- రాజకీయ ఉద్రిక్తతలు ముదురుతున్న సూచనలు!**

**ఖ్యాతనపల్లి, ఏప్రిల్ 5 /ప్రజాదివాస్ మంచిర్యాల్ ప్రతినిధి):**
ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడం జిల్లాలో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆదివారం మంచిర్యాల జిల్లా క్యాతనపల్లిలోని ఆయన నివాసంలో మందమర్రి సీఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఈ చర్యలు చేపట్టారు.పోలీసుల ఈ నిర్ణయం ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ముందస్తు జాగ్రత్తగా తీసుకున్న చర్యగా భావిస్తున్నారు. అయితే ఈ ఘటనతో స్థానికంగా రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తోందని విమర్శించారు. పోలీసుల సహాయంతో నిర్బంధ పాలన



కొనసాగిస్తోందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ధర్మం చివరికి గెలుస్తుందని, రాబోయే కాలంలో ప్రజలు రేవంత్ సర్కారుకు తగిన సమాధానం ఇస్తారని అన్నారు.